# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక


## మన్మోహన్ సింగ్‌కు సీఎం రేవంత్ నివాళి

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే ఉదయం)



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఘనంగా నివాళి అర్పించారు. మన్మోహన్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి సీఎం తదితరులు నివాళులు అర్పించారు. ఈ క్రయక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.


సంపుటి: 3 | సంచిక: 119 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శనివారం 27 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ప్రజల వైద్య సేవలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రత్యేక చర్యలు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### రిమ్స్ లో నూతన క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంబించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26,శుక్రవారం (నమస్తే ఉదయం) ఆదిలాబాద్ పేద ప్రజలకు అత్యున్నతమైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రిలో రూ.23.75 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ ను ఆయన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రసూతి గది, మైనర్ ఓటీ, 13 పడకల ఐసోలేషన్ వార్డులను కూడా ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాయని వివరించారు. ముఖ్యంగా వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం రూ. 1.50 లక్షల కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. వైద్య విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయ ఉత్పత్తులకు నాణ్యమైన గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతి వర్షపు నీటిని సంరక్షించుకోవాలని సూచించారు. త్వరలోనే ఆదిలాబాద్లో కేంద్రీయ విద్యాలయం ప్రారంభోత్సవం ఉంటుందని ప్రకటించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో సామాజిక వర్గాలు అధికంగా ఉన్నందున, వారి ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద ఆరోగ్య, వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మాతా, శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపడుతుందని ప్రకటించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలను రూ.5 లక్షల నుండి 10 లక్షలకు పెంచామని, ఇప్పటివరకు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ కింద రూ. 800 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. నూతనంగా 6,956 మంది స్టాఫ్ నర్సులను, 4,330 మంది డాక్టర్లను నియమించినట్లు వెల్లడించారు. ఎయిర్పోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తనవంతు సహాయం చేస్తుందని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సమన్వయంతో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి తక్షణ చర్యలు చేపడుతున్నాయని మంత్రులు స్పష్టం చేశారు ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని ఆదిలాబాద్ ఎంపీ జీ. నగేష్ అన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయితే ఆదిలాబాద్ తో పాటు సమీప జిల్లాల ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వైద్య రంగంలో ఈ ప్రాజెక్టు మైలురాయిగా నిలుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అలాగే జిల్లాలో ప్రతిపాదిత ఎయిర్పోర్ట్ నిర్మాణం ద్వారా ఆదిలాబాద్ జిల్లా ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని పేర్కొన్నారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు తాను కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధి పనులు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయని అన్నారు. రిమ్స్ ఆసుపత్రిని అత్యాధునిక వైద్య సదుపాయాలతో అభివృద్ధి చేయడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కల నెరవేరే దిశగా అడుగులు పడుతున్నాయని, ఇది ఆదిలాబాద్ భవిష్యత్తును మారుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్, ఖానాపూర్ నియోజకవర్గాల శాసన సభ్యులు అనిల్ జాదవ్, వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు విఠల్, కొమురయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటిఆర్‌ను కలిసిన రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన

రాజేంద్రనగర్, డిసెంబర్ 26(నమస్తే ఉదయం) బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ ను రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్



మాట్లాడుతూ... గత ఐదేళ్లలో బి ఆర్ ఎస్ ప్రజా సమస్యలపై నిరంతరం జిహెచ్ఎంసి కౌన్సిల్లో పోరాటం చేసిందని రాబోయే గ్రేటర్ ఎన్నికలకు ప్రస్తుత కార్పొరేటర్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి ని సులేమాన్ నగర్ లో కలపడం వల్ల ఉత్పన్నమవుతున్న సమస్యను మాజీ మంత్రి కేటీఆర్ కు వివరించినట్లు కార్పొరేటర్ అర్చన తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులు తాను కౌన్సిల్లో ప్రస్తావించిన అంశాన్ని పరిగణలోకి తీసుకొని సమస్య పరిష్కరించాలని ఆయనకు వివరించారు.



## మా అయ్య మొనగాడు: కేటీఆర్

### కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయన్న కేటీఆర్

### కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగిపోతుందని ఎద్దేవా

### సంచులు మోసి పేమెంట్ కోటాలో రేవంత్ సీఎం అయ్యారంటూ విమర్శ

### మహిళలకు రూ.2500, తులం బంగారం హామీలు ఏమయ్యాయి? అంటూ నిలదీత

### కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతామన్న కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే ఉదయం)

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ నిర్వహించిన ఒక్క ప్రెస్ మీట్‌తోనే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని, అలాంటిది ఆయన అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగి చనిపోతాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత దోసల అనిల్, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

"మా అయ్య మొగోడు, తెలంగాణ తెచ్చిన మొనగాడు. ఆయన పేరు నేను బరాబర్ చెప్పుకుంటా" అని కేటీఆర్ అన్నారు. తాను గుంటూరులో ఇంటర్ చదివితే రేవంత్ రెడ్డికి వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు. "రేవంత్ అల్లుడు కూడా ఆంధ్ర వ్యక్తే కదా? ఆయన చిట్టినాయుడు కాదు, భీమవరం బుల్లోడు" అంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు. సంచులు మోసి, జైలుకు వెళ్లి, పేమెంట్ కోటాలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ ఆరోపించారు.

ఎన్నికల హామీలను విస్మరించారని విమర్శిస్తూ, రేవంత్ రెడ్డిని "ఎనుముల రేవంత్ కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి" అని అభివరి□ంచారు. కల్యాణలక్ష్మికి తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని సోనియా, ప్రియాంక గాంధీలపై ఒట్టువేసి ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు. హామీల గురించి ప్రశ్నిస్తే "గుడ్లు పీకి గోటీలు ఆడుతా", "లాగుల తొండలు ఇడుస్తా" అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న భాష దారుణంగా ఉందని అన్నారు. తాను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లు పొల్లు తిట్టగలనని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించే బాధ్యత తమదేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. క ృషా□ జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కేసీఆర్ అడగడంలో తప్పేముందని ప్రశ్నించారు.



## కొత్త జీఓతో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదు

### తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అక్రెడిటేషన్ మార్గదర్శకాలు వృత్తిపరమైన జర్నలిస్టులను నష్టపర్చవని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసారు. సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించడంతో పాటు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు యోచిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వపు అక్రెడిటేషన్ ఉత్తర్వులు ఉర్దూ జర్నలిస్టుల పట్ల అనుసరించిన వివక్షతను, చిన్న పత్రికల పట్ల చూపిన చిన్న చూపును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిన అంశాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు. ఈ నేపథ్యంలోనే వాటిని కొత్త జీఓలో మార్పు చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. నూతన జీఓపై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను వెల్లడిస్తూ, వక్రీకరిస్తూ సంక్షేమ చర్యలు విలేకరులకు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేసారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ ఇవి వర్తిస్తాయని ఆయన స్పష్టం చేసారు. ఈ విషయాలపై అవసరమైతే వివరణ కొరవచ్చని ఆయన సూచించారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యల పట్ల ముఖ్యమంత్రితో, సమాచార శాఖ మంత్రితో ఎప్పుడైనా మాట్లాడడానికి అవకాశాలు ఎలాగూ ఉంటాయన్నారు. ఇందుకు విరుద్ధంగా ఓ రాజకీయ ఎత్తుగడతో కొన్ని శక్తులు ఆందోళన చేయాలని తలపెట్టడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పట్ల, వారి సమస్యల పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వాన ఉన్న ప్రజా ప్రభుత్వం సానుకూల పరిష్కారానికి వెళ్తుంది తప్పా, గత ప్రభుత్వం మాదిరిగా వివక్షత చూపే అవకాశమే లేదని ఆయన తెలిపారు. నూతన జీఓపై పనిగట్టుకొని కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని విశ్వసించరాదని వర్కింగ్ జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.

## గద్వాల జిల్లాల్లో 11శాతం తగ్గిన క్రైమ్ రేట్

### సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు

### వార్షిక మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26 (నమస్తే ఉదయం) గద్వాల జిల్లాలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది క్రైమ్ రేట్ తగిందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. సైబర్ నేరాలను తగ్గించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వ హించిన వార్షిక మీడియా సమావేశంలో 2025 సంవత్సరానికి సంబంధించిన జిల్లా పోలీస్ వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. నేరాల నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందన్నారు. 2024 సంవత్సరంతో పోలిస్తే 2025లో జిల్లాలో నేరాలు 11 శాతం తగ్గాయని వెల్లడించారు. 2024లో ఇదే కాలానికి మొత్తం 2,703 కేసులు నమోదు కాగా, 2025లో ఇప్ప టివరకు 2,410 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ విధంగా మొత్తం 11శాతం కేసులు తగాయిని వివరించారు. జిల్లాలోని ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో జీవించేలా శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, "పోలీసులు మనకోసమే" అన్న నమ్మకాన్ని ప్రజల్లో మరింత బలపరిచే విధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా విధులు నిర్వహించిందని పేర్కొన్నారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు జిల్లా పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యతనిస్తూ, నిరంతర పర్యవేక్షణతో శాంతి-భద్రతలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు ముప్పు కలగకుండా ముందస్తు చర్యలు, క్షేత్రస్థాయి తనిఖీలు, నిరంతర గస్తీ చర్యల ద్వారా జిల్లా లా అండ్ ఆర్డర్ పరిస్థితిని పూర్తి నియంత్రణలో ఉంచడంలో జిల్లా పోలీస్ విభాగం విజయవంతమైందన్నారు. అంతేకాకుండా వినాయక చవితి, రంజాన్, బక్రీద్ వంటి ముఖ్య పండుగలు, జాతరలు, భారీ జనసమీకరణ జరిగే కార్యక్రమాలను కూడా తగిన బందోబస్తు ఏర్పాట్లతో శాంతియుతంగా, సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమయంలో శాంతిభద్రతలను కాపాడేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఐఆర్ లు జారీ చేస్తూ మొత్తం 88 కేసులు నమోదు కాగ, వాటిలో 84 ఎక్సైజ్ కేసులు, 3 మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ () కేసులు, ఒక ఫ్రీబీ కేసులో 50 కార్టన్ల ఆయిల్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కలహాలు తలెత్తకుండా నివారించేందుకు 174 కేసుల్లో మొత్తం 303 మంది కలహప్రియులను బౌండోవర్ చేయడంతో ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు.

#### తగ్గిన రోడ్డు ప్రమాదాలు...

గతేడాది కంటే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గాయని జిల్లా ఎస్పీ తెలిపారు. మృతులు, క్షతగాత్రులు పెరిగాయన్నారు. తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం, హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించామన్నారు. 2024లో 207 యాక్సిడెంట్ కేసులు ఉంటే ఈ ఏడాది 204 కేసులు నమోదయ్యాయన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం 3 కేసులు తగ్గాయన్నారు. గత ఏడాది 207 రోడ్డు ప్రమాదాలు జరిగితే, ఇందులో 133 మంది చనిపోయారని తెలిపారు. ఈ ఏడాది 204 రోడ్డు ప్రమాదాలు జరిగితే ఇందులో 135 మంది మృతి చెందారని, గతేడాది కంటే మృతుల సంఖ్య 2 తగ్గిందన్నారు. గాయాల కేసులు నిరుడు 163 ఉంటే ఈఏడాది 189 నమోదు కాగా, గతేడాది కంటే 26 కేసులు పెరిగాయని వివరించారు.రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మర్డర్ కేసులను జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులు విజయవంతంగా ఛేదించడం జరిగిందన్నారు.

అందులో ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన గద్వాల్ టౌన్ పిఎస్ పరిధిలో గద్వాల్ పట్టణానికి చెందిన ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్ మిస్సింగ్ కేసును పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల ఆధారంగా అత్యంత వేగంగా దర్యాప్తు చేసి హత్య కేసుగా ఛేదించారు. కర్నూలు జిల్లాలో లభ్యమైన మృతదేహాన్ని కుటుంబ సభ్యుల ద్వారా గుర్తించి తేజేశ్వర్ మృతదేహమని నిర్ధారించారు. విచారణలో



అతని భార్య ఐశ్వర్య ఇతరులతో కలిసి హత్య చేయించినట్టు తేలడంతో సంబంధితంగా నలుగురు అనుమానితులను పోలీస్ అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.

2. గద్వాల్ టౌన్ పిఎస్ పరిధిలో ఆన్లైన్ బెట్టింగ్స్, గేమ్స్కు అలవాటు పడి డబ్బుల కోసం మహిళను హత్య చేసి బంగారు గొలుసు దొంగిలించిన ఎలాంటి క్లూస్ లేని కేసును గద్వాల్ పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు నిర్వహించి నేరాన్ని నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతడి నుంచి రూ.2,33,500 నగదు, ఒక స్కూటీ, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు.

3. శాంతినగర్ పరిధిలో జరిగిన సుఫారి హత్య కేసును అత్యల్ప సమయంలో విజయవంతంగా ఛేదించడం జరిగింది. సొంత తమ్ముడే అన్నాను సుపారీ గ్యాంగ్ తో కలిసి హత్య చేయించి ప్రమాదంగా చిత్రికారించే ప్రయత్నంను పోలీసులు చెధించి తమ్ముడి తో సహా సుపారీ గ్యాంగ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

4. ధరూర్ మండల పరిధిలో జాంపల్లి స్టేజ్ వద్ద సుపారీ గ్యాంగ్ తో నందిన్నె మాజీ సర్పంచ్ చిన్న భీమారాయుడును హత్య చేసి, బొలెరో వాహనంతో గుద్ది రోడ్ ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన ఘటనను పోలీసులు ఛేదించారు. రాజకీయ కక్షలు, భూవివాదాలే హత్యకు కారణమని దర్యాప్తులో నిర్ధారణ అయింది. ఈ కేసులో ప్రధాన నిందితుడితో పాటు మొత్తం 10 మందిని అరెస్ట్ చేసి, రూ.8.50 లక్షల నగదు, 3 కార్లు,2-బైకులు, ఒకబొలెరో వాహనం ను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది.

5. శాంతినగర్ పరిధిలోని వ్యక్తిని అప్పు పేరుతో హైదరాబాద్కు పిలిపించి, కిడ్నాప్ చేసి బంధించి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించిన కేసును జోగులాంబ గద్వాల్ పోలీసులు కేవలం 8 గంటల్లోనే ఛేదించారు. బాధితుడి భార్య ఫిర్యాదు అందగానే సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి హైదరాబాద్లో బాధితుడిని సురక్షితంగా కాపాడారు. గంటల వ్యవదిలో హైదరాబాద్ లో జరిగిన కిడ్నప్ కేసును చేధించి వ్యక్తి ప్రాణాలు కాపాడిన విషయం జిల్లా పోలీస్ పని తీరుకు నిదర్శనంగా నిలుస్తుంది.

#### పెరిగిన రేప్, పోక్సో కేసులు..

2025లో రేప్, పోక్స్ కేసులు పెరిగాయని ఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు. 2024లో 31 రేప్ కేసులు నమోదు కాగా, 2025లో 41 కేసులు నమోదయ్యాయన్నారు. నిరుడు 2 వేధింపుల కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 2 కేసులు నమోదు కాగ ఒక కేసు వరకట్నం మర్డర్ నమోదు జరిగిందన్నారు.

#### దొంగతనాలు.. రికవరీ ఇలా..


వివిధ దొంగతనాలను పరిగణలోకి తీసుకుంటే 2024లో 351 కేసులు నమోదు కాగా 161 గుర్తించగా.. రూ.1,94,05,160 చోరీ కాగ రూ.63,11,896 రికవరీ చేసినట్లు వివరించారు. ఈ ఏడాది 241 కేసులు నమో దు కాగా 184 గుర్తించినట్లు పేర్కొన్నారు. రూ.1,43,71,274 చోరీ కాగా.. రూ.96,35,309 రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.

#### పోలీసులకు సవాల్ గా మారిన సైబర్ నేరాలు..

ఈ ఏడాది జిల్లా పోలీస్ శాఖకు సైబర్ నేరాలు ప్రధాన సవాలుగా మారాయి. సైబర్ నేరగాళ్లు తమ గుర్తింపు, ఉన్న ప్రదేశాలను దాచడానికి ఆధునిక సాంకేతిక పద్ధతులను తరచుగా వినియోగిస్తున్నారు. ఈ నేరాలు అనేక సందర్భాలలో భౌగోళిక సరిహద్దులను దాటి జరుగుతుండటంతో దర్యాప్తు ప్రక్రియ మరింత క్లిష్టంగా మారుతోంది. సాంకేతికత నిరంతరం మారుతూ ఉండటంతో, పోలీస్ బలగాలు తమ నైపుణ్యాలు, సాధనాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 95 కేసులు ఎఫ్ఐఆర్‌లుగా నమోదు చేయబడాయి. ఈ కేసులలో న్యాయస్థానం ..మిగతా 2లో

# రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో రంగులు వేస్తున్న సిబ్బంది






బుద్వేల్, డిసెంబరు 26 (నమస్తే ఉదయం) : బుద్వేల్ లో ఉన్న రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఇక మీదట రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయం గా మారనుంది. ఐదు జోన్లు, 30 సర్కిళ్లు, 150 డివిజన్లు గా ఉన్న గ్రేటర్ ప్రాంతం లో శివారు మునిసిపాలిటీలు విలీనం చేసిన తర్వాత 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300ల డివిజన్లుగా ఏర్పాటు అయ్యాయి. దీంతో సర్కిల్ కార్యాలయాలలో కొన్నింటిని జోనల్ కార్యాలయాలుగా మార్చారు. అందులో బాగంగానే రాజేం ద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని నూతనంగా రాజేంద్రనగర్ పేరిట ఏర్పాటైన జోనల్ కార్యాలయం గా మార్చారు. జోనల్ కార్యాలయం బ్యానర్ ను ఏర్పాటు చేయడం తో పాటు శు క్రవారం రాజేం ద్రనగర్ జోనల్ కమిషనర్ గా నియమితులైన అనురాగ్ జయంతి బాధ్యతలు కూడా స్వీకరిం చారు. అంతేకాకుండ శిథిలావస్థకు చేరుకున్న కార్యాలయం గోడలకు రంగులు వేస్తున్నారు.

**రాజేంద్రనగర్ పేరుతో కొత్తగా జోన్ ఏర్పాటు :**

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లో డివిజన్ల పునర్విభజన అనంతరం రాజేం ద్రనగర్ పేరిట జోన్ ను ఏర్పాటు చేశారు. గ్రేటర్ లో చార్మినార్ జోన్ పరిధిలోకి వచ్చే రాజేం ద్రనగర్ సర్కిల్ తో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన అత్తాపూర్ సర్కిల్ ను కలుపుతూ, ప్రాంతాన్ని కలుపుతు రాజేంద్రనగర్ జోన్ (19) ను ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ జోన్ లో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ లు ఉన్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోకి రాజేం ద్రనగర్, బండ్లగూడ జాగీర్, కిస్మత్ పూర్, హైదర్శా కోట్ డివిజన్లను చేర్చగా, అత్తాపూర్ సర్కిల్ పరిధిలోకి అత్తాపూర్, హైదర్ గూడ , సులేమాన్ నగర్ , శాస్త్రీపురం, కాటేదాన్, మైలార్దేవుపల్లి డివిజన్లను చేర్చారు.


**రాజేంద్రనగర్ సర్కిల్ లో అనేక మార్పులు :**

రాజేంద్రనగర్ సర్కిల్ లో గతంలో రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవుపల్లి, సులేమాన్ నగర్, శాస్త్రీపురం డివిజన్లు ఉండేవి. నేడు రాజేంద్రనగర్ సర్కిల్ లో కేవలం రాజేంద్రనగర్ డివిజన్ ఒక్కటే ఉంది. గండిపేట్ మండలం లోని బండ్లగూడ మునిసిపల్ కార్పోరేషన్ పరిధి లో నూతనంగా ఏర్పాటైన బండ్లగూడ జాగీర్, కిస్మత్ పూర్ , హైదర్శా కోట్ డివిజన్లను రాజేంద్రనగర్ సర్కిల్ లో చేర్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన అత్తాపూర్ సర్కిల్ లో గతంలో రాజేంద్రనగర్ సర్కిల్ లో ఉన్న అత్తాపూర్ డివిజన్ తో పాటు సులేమాన నగర్, శాస్త్రీపురం, మైలార్దేవుపల్లి డివిజన్లను, నూతనంగా ఏర్పాటైన హైదర్ గూడ, కాటేదాన్ డివిజన్లను కలిపారు.

**గతంలో చార్మినార్ జోన్ కు వెళ్లే వారు... నేడు రాజేంద్రనగర్ జోన్ :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉన్న రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవుపల్లి, శాస్త్రీపురం, సులేమాన్ నగర్ డివిజన్ల ప్రజలు గతంలో చార్మినార్ జోనల్ కార్యాలయానికి వెళ్లాల్సి ఉండేది. నేడు ఆ ప్రాంతాలన్ని రాజేంద్రనగర్ జోన్ కు రావాల్సి ఉంటుంది. ఇది సులభమే అయినప్పటికి గతంలో చార్మినార్ జోన్ పరిధిలో ఉన్న బహదూర్ పురా, ఫలక్ నుమా, చాంద్రాయణగుట్ట, జం గమ్మెట్ సర్కిల్ ల ప్రజలు నేడు రాజేంద్రనగర్ జోన్ కార్యాలయానికి రావాల్సి ఉ ంటుంది. పాత నగరానికి చెందిన ఫలక్ నుమా, జంగమ్మెట్, చాంద్రాయణగుట్ట ప్రాంతాల ప్రజలకు రాజేం ద్రనగర్ లో ఉ న్న జోనల్ కార్యాలయానికి రావాలి అంటే కొంచెం ఇబ్బందిగానే ఉంటుంది.

## రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంతి బాధ్యతల స్వీకరణ



బుద్వేల్, డిసెంబరు 26 (నమస్తే ఉ దయం) : గ్రేటర్ లో నూతనంగా ఏర్పాటైన రాజేంద్రనగర్ జోన్ కార్యాలయం (పూర్వ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం) లో జోనల్ కమిషనర్ గా శుక్రవారం ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతి బాధ్యతలను స్వీకరించారు. గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెంట రాగా, రాజేంద్రనగర్, చాంద్రాయణగుట్ట సర్కిల్ ల డిప్యూటీ కమిషనర్లు బి సురేందర్ రెడ్డి , సురేందర్, రాజేంద్రనగర్ ఈఈ డి నరేందర్ గౌడ్ ల సమక్షంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, కొత్తగా ఏర్పాటైన రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించానన్నారు. పరిపాలన సులభతరం కావడానికి జోనల్ వ్యవస్థ ఉ పయోగపడుతుందన్నారు.

**12 జోన్లు, 60 సర్కిళ్ల ఏర్పాటు: గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ :**

గ్రేటర్ లో శివారు మునిసిపాలిటీల విలీనం తర్వాత 12 జోన్లుగా, 60 సర్కిళ్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి తో పాటు ఆయన రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయానికి వచ్చారు. గ్రేటర్ పరిధిలో నూతనంగా ఏర్పాటు అయిన జోన్లలో జోనల్ కమిషనర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించడం జరుగుతుందన్నారు.

## రాజేంద్రనగర్, శంషాబాద్ పేర్లతో కొత్తగా జోన్లు ఏర్పాటు చేయడం సంతోషకరం

**ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్**



బుద్వేల్, డిసెంబరు 26 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్, శంషాబాద్ పేరిట కొత్తగా జోన్లు ఏర్పాటు చేయడం సంతోషకరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గం ప్రజల సౌకర్యార్థం, పరిపాలన వికేంద్రీకరణ లక్ష్యంగా తాను సూచించినట్లు రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్ల ఏర్పాటు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందన్నారు. అం దుకోసం సహకరించిన ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల చెంతకు పాలనను చేర్చాలనే లక్ష్యంతో తాను చేసిన విన్నపాన్ని మన్నించి రాజేంద్రనగర్, శంషాబాద్ ప్రాంతాలను ప్రత్యేక జోన్లుగా ప్రకటించిన ముఖ్యమంత్రికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ కొత్త జోన్లు మౌళిక సదుపాయాల మెరుగుదలకు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు.

## ఖాజిపల్లి గ్రామ సమస్యలు పరిష్కరిస్తా: మెదక్ ఎంపి రఘునందన్ రావు




పటాన్ చెరు, డిసెంబర్ 26 (నమస్తే ఉదయం): దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఖాజిపల్లి గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని మెదక్ ఎంపి రఘునందన్ రావు చెప్పారు. శుక్రవారం కాజిపల్లి గ్రామంలో పర్యటించిన ఎంపి రఘునందన్ రావు కాలువలు, చెరువులు పరిశీలించి ప్రజలతో సమావేశమై అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాగు నీరు, కాలుష్యం సమస్యలపై పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి పరిష్కారం చేస్తానని ఎంపి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి

**ప్రారంభానికి సిద్ధంగా రాజగోపురాలు**

**సాలహారం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**




పటాన్ చెరు, డిసెంబర్ 26 (నమస్తే ఉదయం): గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం పరిధిలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సాలహారం పనులు మందకొడిగా కొనసాగడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై దేవాదాయ శాఖ ఉ న్నతాధికారులతో చర్చించి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ గుడి అభివృద్ధి కోసం ఒక లక్ష 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే చేతులు మీదుగా ఆలయ అధికారులకు అందించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు రాజు, ఉ పేందర్, వెంకన్న, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.





## కుస్తీ పోటీలను నిర్వహించడం సంతోషకరం : అర్జున్ పహిల్వాన్

**7 సంవత్సరాలుగా కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నాం : గౌరిగె రాజు పహిల్వాన్**

బుద్వేల్, డిసెంబరు 26 (నమస్తే ఉదయం) : అత్తాపూర్ రాంబాగ్ రామాలయం మైదానంలో కుస్తీ పోటీలను నిర్వహించడం సంతోషకరమని ఆంధ్ర కేసరి టైటిల్ విజేత అర్జున్ పహిల్వాన్ అన్నారు. అత్తాపూర్ లో గౌరిగె రాజు పహిల్వాన్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, వై శ్రీధర్, ఎం కొమురయ్య, షాబాద విజయ్ కుమార్, పి మల్లేష్ యాదవ్ తదితరుల సహకారంతో నిర్వహిస్తున్న ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ కేసరి కుస్తీ పోటీలను శుక్రవారం తన మిత్రులు పాండు పహిల్వాన్ తో కలిసి అర్జున్ పహిల్వాన్ తిలకించారు. మహిళా పోటీలను ప్రారంబించారు. కుస్తీ పోటీల పట్ల యువత లో ఆసక్తి ని పెంపొందించడానికి అత్తాపూర్ లో యువకులు చేస్తున్న కృషి అభినందించతగినదన్నారు. పోటీలలో పురుషులు 350 మంది, మహిళలు 50 మంది పాల్గొన్నారు. వందలాది మంది ప్రేక్షకుల మధ్య పోటీలు జరిగాయి. ఈ పోటీలను సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ మ్యాడమ్ మధుసూదన్, వివిధ పార్టీల నాయకులు మ్యాడమ్ రామేశ్వర్ రావు, ఎం భాస్కర్ గౌడ్, నల్లింగ్ రమేష్, చెట్టిగారి నరేందర్, రావుల భాస్కర్, డి సత్యనారాయణ ముదిరాజ్, ఎస్ బీ హరినాథ్, ఎం బాలసుబ్రమణ్యం, జర్నలిస్టులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, బుడిగెల బాబు రావు, వర్కాల చందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి కృషితో శివరాంపల్లి సమస్యకు పరిష్కారం: పడమటి శ్రీధర్ రెడ్డి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో శివరాంపల్లి వాసుల భవిష్యత్తు సమస్యకు పరిష్కారం**

**భవిష్యత్తులో మరిన్ని సమస్యలపై సమిష్టిగా కృషి చేయాలి**

**శివరాం పల్లిలో నిర్మాణాలకు అడ్డంకిగా ఉన్న ఓపెన్ స్పేస్ జోన్ ఎత్తివేతకు సమిష్టి కృషి చేయాలి**



రాజేంద్రనగర్, డిసెంబర్ 26 (నమస్తే ఉ దయం) శివరాంపల్లి ని సులేమాన్ నగర్ డివిజన్లో కలిపిన విషయంపై సమిష్టి కృషి, ప్రత్యేకంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో రాజేంద్రనగర్ డివిజన్ లో కలపడం జరిగిందని సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. శు క్రవారం ఆయన ఓ ప్రకటనలో జిహెచ్ఎంసి పునర్విభజనలో భాగంగా శివరాంపల్లిని సులేమాన్ నగర్ డివిజన్లో కలపడం జరిగిందని ఈ విషయంపై గ్రామస్తులు, ప్రజా పొదుపు సంఘం, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు సంయుక్తంగా, వ్యక్తిగతంగా ఇచ్చిన విజ్ఞాపన పత్రాలను జిహెచ్ఎంసి కమిషనర్ పరిగణలోకి తీసుకొని రాజేంద్రనగర్ డివిజన్లో కలపడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శివరాంపల్లి పెద్దలు పెండ్యాల చంద్రమోహన్, శాగ ప్రతాపరెడ్డి, రావిచెట్టి యాదిరెడ్డి, ప్రజా పొదుపు సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందజేయడంతో వెంటనే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూల దృక్పథంతో జిహెచ్ఎంసి కమిషనర్ కు ప్రత్యేక ఉత్తరం రాయడంతో పాటు నేరుగా కలిసి విన్నవించటంతో సమస్య పరిష్కారమైందన్నారు. డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ జిహెచ్ఎంసి కౌన్సిల్లో డివిజన్ డీల్మిటేషన్లో శివరాంపల్లిని రాజేంద్రనగర్ డివిజన్లో కలపాలని మేయర్ దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య సానుకూల దృక్పథంతో పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సైతం జిహెచ్ఎంసి డీలిమిటేషన్ పై ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌన్సిల్ లో శివరాంపల్లి ని సులేమాన్ నగర్ లో కలపడం వల్ల అభివృద్ధిలో పూర్తిగా వెనకబడిపోవడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ప్రస్తావించటంతో ఈ సమస్యకు పరిష్కారం లభించినట్లు ఆయన పేర్కొన్నారు. శివరాంపల్లి సమగ్ర అభివృద్ధి కోసం సమిష్టి కృషి ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో శివరాంపల్లిలో ప్రజలు ఇళ్లను నిర్మించుకోవటానికి అడ్డంకిగా ఉన్న ఓపెన్ స్పేస్ జోన్ ను హెచ్ఎండిఏ వెంటనే తొలగించే విధంగా డీ లిమిటేషన్ లో శివరాంపల్లిని సులేమాన్ నగర్ డివిజన్లో కలిపిన విషయంపై చేపట్టిన ఆందోళన ఓపెన్ స్పేస్ జోన్ ఎత్తివేతపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో శివరాంపల్లి ప్రాంతం సమిష్టి కృషితో అభివృద్ధికి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## కిష్టాపూర్ సర్పంచ్ సోలంకి జితేందర్ సింగ్‌ని సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 25 (నమస్తే ఉదయం) కిష్టాపూర్ సర్పంచ్ సోలంకి జితేందర్ సింగ్ ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఘనంగా సన్మానించారు. శుక్రవారం నేరడిగొండ లోని క్యాంప్ కార్యాలయంలో నేరడిగొండ మండలంలోని కిష్టాపూర్ నూతన గ్రామ సర్పంచ్ సోలంకి జితేందర్ సింగ్ ని శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు వారి వెంట రోల్ మామడ సర్పంచ్ తొడసం శంకర్, కుమారి మాజీ పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్,ఆత్మా డైరెక్టర్ కుంట శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళి గౌడ్, సద్దాం, కపిల్,అశోక్, మహిపాల్ సోలంకి, నాయకులు కార్యకర్తలు, నాయకులు, తదితరులున్నారు.



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న శంషాబాద్ ప్రాంత నాయకులు

## శంషాబాద్ జోన్ ఏర్పాటుకు కృషి చేసిన

**ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కు అభినందనల వెల్లువ**


బుద్వేల్, డిసెంబరు 26 (నమస్తే ఉదయం) : శంషాబాద్ జోన్ ను ఏర్పాటు చేయడం సం తోషకరమని చెబుతు, అందుకు సహకరించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ ను శుక్రవారం మైలార్ దేవుపల్లి లోని ఆయన నివాసంలో శంషాబాద్ ప్రాంతానికి చెందిన నాయకులు ఘనంగా సన్మానించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే గా ప్రకాశ్ గౌడ్ ఉండటం తమ అదృష్టమన్నారు. ఆయన హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. శంషాబాద్ జోన్ ను ఏర్పాటు చేయించడానికి ప్రకాశ్ గౌడ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయనకు శంషాబాద్ ప్రజలు ఎల్లప్పుడు అండగా ఉంటారన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను సన్మానించిన వారిలో నాయకులు అర్ గణేశ్ గుప్తా, చంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకటేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## శివరాంపల్లిలో గల మినా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో మెగా హెల్త్ క్యాంపు

**ప్రజల ఆర్యోగం కోసమే ఉచితమెగా వైద్య శిబిరం..**




బుద్వేల్,డిసెంబర్26 (నమస్తే ఉదయం) అత్తాపూర్ లోని మీనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుం దని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని జనరల్ మెడిసిన్ డాక్టర్ మహమ్మద్ జావాద్,పల్మోనాలజీ డాక్టర్ ఫహద్ అబ్దుల్లా,జనరల్ సర్జరీ డాక్టర్ మోహమ్మద్ నకి జైన్,లు అన్నారు.అన్ని ప్రధాన విభాగాలలో ఉచిత సంప్రదింపులు సరసమైన వైద్య సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఈ చొరవ సమాజానికి సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందిస్తుందన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరం ఈనెల 25వ తేదీ నుంచి 2026 ఫిబ్రవరి 20వ తేదీ వరకు 60 రోజులు ఉచిత మెగా హెల్త్ క్యాంపు కొనసాగుతుందని తెలిపారు.ప్రజలు వివిధ రకలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఉచితంగా ప్రతి ఒక్కరికి బీపీ,షుగర్,ఈసీజీ, గుండె సబంధిత పరీక్షలు,లెన్స్ అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందజేశామని చెప్పారు.అవసరమైన అన్ని పరీక్షలు ఉచితంగా చేస్తామని వివరించారు.వైద్యశిబిరంలో గతంలో ఎన్నడూలేని విధంగా ప్రత్యేక పరీక్షలు రోగులకు అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు.ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.సకాలంలో రోగాన్ని గుర్తించడం వల్ల సకాంలో వైద్యసేవలు పొందవచ్చన్నారు.గుర్తించం ఆలస్యమైతేరోగ తీవ్రత పెరుగుతందని తద్వారా చికిత్స పొందడం ఇబ్బంది అవుతుందన్నారు. మారుతున్న వాతవరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు ముందస్తూ ఆరోగ్య పరీక్షలు చేసుకుని,ఆరోగ్యవంతులుగా జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ మహమ్మద్ జావాద్,పల్మోనాలజీ డాక్టర్ ఫహద్ అబ్దుల్లా,జనరల్ సర్జరీ డాక్టర్ మోహమ్మద్ నకి జైన్, ప్రసూతి గైనకాలజీ డాక్టర్ సోహెబా షుకూర్,నేత్ర వైద్యుడు డాక్టర్ హిదయతుల్లా ఖాన్,ఆర్థోపెడిక్స్ డాక్టర్ ఉజైర్ మసూద్,నేత్ర వైద్యుడు డాక్టర్ అజ్మత్, డెర్మటాలజీ డాక్టర్ మహమ్మద్ ఒమర్ ఫరూక్, నెఫ్రాలజీ డయాలసిస్ మార్పిడి సంరక్షణ డాక్టర్ షబానా నజ్నీన్,డెంటిస్ట్రీ డాక్టర్ మహమ్మద్ నవాజ్, డాక్టర్ సునీత,డాక్టర్ మమత,లు పాల్గొన్నారు. అంతేకాకుండా ఫార్మసీపై 10శాతం తగ్గింపు, అల్ట్రాసౌండ్ పై 20శాతం తగ్గింపు,కళ్ళద్దాలపై 25 శాతం తగ్గింపు,శస్త్రచికిత్సలపై 20 శాతం తగ్గింపు, నెల రోజుల పాటు జరిగే ఈ ఆరోగ్య శిబిరం రోగులకు ఒకే చోట అధికనాణ్యత అందుబాటులో ఉన్న సరసమైన ఆరోగ్య సంరక్షణ లభించేలా చూసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 040-35262700, 7396084445,సంప్రదించాలన్నారు.









కుస్తీ పోటీలలో తలపడుతున్న చిన్నారులు.. నిర్వాహకులు గౌరిగె రాజు పహిల్వాన్ కుస్తీ పోటీల నిర్వహణ కమిటీ చైర్మన్ నారగూడెం మల్లారెడ్డి

## ఆకట్టుకుంటున్న కుస్తీ పోటీలు

బుద్వేల్, డిసెంబరు 26 (నమస్తే ఉదయం) అత్తాపూర్ రాంబాగ్ మైదానంలో జరుగుతున్న 7వ సర్దార్ వల్లబాయి పటేల్ కుస్తీ పోటీలు ఆకట్టుకుంటున్నాయి. గురువారం కుస్తీ పోటీలు ప్రారంభం కాగా శుక్రవారం నగరంతో పాటు తెలంగాణ జిల్లాలకు చెందిన 350 మంది మల్ల యోధులు, 50 మంది మహిళలు ఈ పోటీలలో తలపడ్డారు. ఈ సందర్భంగా కుస్తీ పోటీల నిర్వహణ కమిటీ అధ్యక్షులు ఎన్ మల్లారెడ్డి, నిర్వాహకులు గౌరిగె రాజు పహిల్వాన్ లు మాట్లాడుతూ, మూడు రోజుల పాటు రాంబాగ్ మైదానంలో కుస్తీ పోటీలు జరుగుతాయన్నారు. గెలుపొందిన వారికి టైటిల్ తో పాటు గధ, నగదు పారితోషికాలను అందజేయడం జరుగుతుం దన్నారు.. ఈ కార్యక్రమంలో వై.శ్రీధర్, ఎం కొమురయ్య, పొటేల్ శ్రీనివాస్ యాదవ్, షాబాద విజయ్ కుమార్, ఎం బాలసుబ్రమణ్యం, డి. సత్యనారాయణ ముదిరాజ్, ఎస్బీ హరినాథ్, విజయ్ రావత్, భాస్కర్ గౌడ్, గురు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లాల్లో 11శాతం తగ్గిన క్రైమ్ రేట్

మొదటి పేజీ తరువాయి...

నుంచి మొత్తం రూ.47,62,561 విలువైన రీఫండ్ ఆదేశాలు పొందడం జరిగింది.

**ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ విజయవంతం..**

మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, షీ టీమ్స్ ద్వారా 136 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. భరోసా కేంద్రం ద్వారా 81 మందికి కౌన్సిలింగ్, 53 మందికి వైద్య సహాయం అందించినట్లు వివరించారు. అలాగే, ఆపరేషన్ స్మైల్ & ముస్కాన్ కింద 97 మంది బాలురు, 19 మంది బాలికలను రక్షించి వారి కుటుంబాలకు చేరవేసినట్లు చెప్పారు. అలాగే డ్రగ్స్ కేసుల్లో 5 గురిని రిమాండ్‌కు తరలించినట్లు, జిల్లాలో 602 సైబర్ ఫిర్యాదులు అందగా, 95 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందన్నారు డయల్ 100 ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు అందిస్తూ 10,032 కాల్స్ స్వీకరించి, సత్వరమే స్పందించడం జరిగిందన్నారు. టీఎస్ కాప్ యాప్ మరియు సోషల్ మీడియా (ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్) ద్వారా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు.

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో సహకరిస్తున్న ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మరియు మీడియా మిత్రులకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ జిల్లాను నేర రహితంగా మార్చేందుకు పోలీసులు అంకితభావంతో పని చేస్తారని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శంకర్, డీఎస్పీ వై.మొగయలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచులే కీలకం

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించిన ఎమ్మెల్యే బండ్ల





గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(నమస్తే ఉదయం) గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సన్మానించారు. అనంతరం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి గ్రామ పంచాయతీ సర్పంచులే కీలకమన్నారు. గత కొంతకాలంగా సర్పంచులు లేక అభివృద్ధి కుంటుపడిందని, ఇకపై గ్రామాల బాధ్యతలను సర్పంచులు స్వీకరించారని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ పంచాయతీలు అభివృద్ధి కొరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారని గ్రామాభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రతి ఒక్కరు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల మీ పై ఉంచిన నమ్మకాని నెరవేర్చలన్నారు. సర్పంచి పదవి ఐదేళ్ల కాలంలో ప్రతి ఒక్క గ్రామం ప్రగతి బాటలో వైపుగా అడుగులు వేయ్యాలన్నారు. గ్రామాలలో సర్పంచ్ ఉన్నప్పుడు ఫలానా సర్పంచ్ పరిపాలనలో గ్రామంలో అభివృద్ధి జరిగిందని ప్రజలలో చిరస్థాయిగా నిలిచే పోయేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. త్వరలోనే గ్రామాలలో ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి సర్పంచుల విధివిధానాల పైన సర్పంచులకు శిక్షణ తరగతులకు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి స్పెషల్ డెవలప్మెంట్ ద్వారా ప్రత్యేక నిధుల ద్వారా రైతులు పొలాలకు వెళ్లి మట్టి రోడ్లను కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి రూ.3 లక్షలు నుంచి రూ.5 లక్షల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో గ్రామాలు అభివృద్ధి చెందడానికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని చెప్పారు. ఎమ్మెల్యేగా నేను ఉన్నాను సర్పంచ్ మీరు కలిసి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. గద్వాల నియోజకవర్గంలో ఆదర్శవంతంగా గ్రామాలుగా ఏర్పాటు అయి భవిష్యత్తులో రాష్ట్రస్థాయి జాతీయస్థాయి ఆదర్శ గ్రామాల్లో గద్వాల పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.అనంతరం గద్వాల నియోజకవర్గంలో ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు ఎస్ డిఎఫ్ నిధుల ద్వారా రూ. 2.51కోట్లు కేటాయించగా స్పెషల్ ఫండ్ కింద గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తు ప్రొసిడింగ్ కాఫీలు అందజేశారు. అనంతరం 82 మంది గ్రామ పంచాయతీ పాలకులను శాలువాతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. సన్మానించారు. ఈ కార్యక్రమంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, డీసిసి జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, మాజీ వినియోగదారుల చైర్మన్ గట్టు తిమ్మప్ప, మాజీ జెడ్పీచైర్మన్ బండారి భాస్కర్, నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ మూలమల్ల జనార్ధనమ్మ సమాధి వద్ద రెండవ వర్ధంతి సందర్భంగా నివాళులు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు



మాజీ సర్పంచ్ స్వర్గీయ జనార్ధనమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

## రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ స్వర్గీయ మూలమల్ల జనార్ధనమ్మకు ఘనంగా నివాళులు

కొత్తకోట, డిసెంబర్ 26 (నమస్తే ఉదయం) మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో మాజీ సింగల్ విండో స్వర్గీయ మూలమల్ల కృష్ణారెడ్డి సతీమణి మాజీ సర్పంచ్ మూలమల్ల జనార్ధనమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. రామకృష్ణాపురం గ్రామంలో స్వర్గీయ మూలమల్ల రామ్ రెడ్డి, స్వర్గీయ మూలమల్ల కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి స్వగృహం వద్ద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆమె సమాధి వద్ద గ్రామస్తులు కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమిరెడ్డి



కొత్తకోట, డిసెంబర్ 26 (నమస్తే ఉదయం) వనపర్తి మండలం రాజానగరం హరిహర అయ్యప్ప క్షేత్రం లో శుక్రవారం మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్ 18ఏట శబరిమలై యాత్ర సందర్భంగా సీనియర్ నాయకుడు మూలమల్ల భీం రెడ్డి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీచుపల్లి యాదవ్ గురుస్వామి, అశోక్ గురుస్వామి తదితర గురుస్వాములు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ఉండే ఏకైక ఎర్రజెండా పార్టీ సీపీఐ

### జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న.. సీపీఐ జెండా ఆవిష్కరణ



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(నమస్తే ఉదయం): జనగామ పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రోడ్ ఇందిరమ్మ కాలనీ లో సీపీఐ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో సీపీఐ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం సీపీఐ జెండా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండే ఏకైక ఎర్రజెండా పార్టీ సీపీఐ ఒక్కటే అన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల వెంకన్న, ఆదిలక్ష్మి, శోభ, ఏసమ్మ, నవ్య, కృష్ణ, సుదర్శన్, ఉప్పాల ఐలయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన బొమ్మెర పోతన కళావేదిక ప్రతినిధులు


## జాతీయ తెలుగు కవితోత్సవంలో పాల్గొన్న పోతన సాహిత్య కళావేదిక ప్రతినిధులు

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(నమస్తే ఉదయం ): తొర్రూరు పట్టణంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ శతజయంతోత్సవం సందర్భంగా "అక్షర సేద్యం " సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కస్తూరి పులేందర్ అధ్యక్షతన జాతీయ తెలుగు సాహిత్య వేదిక సౌజన్యంతో "అజాతశత్రువుకు అక్షర నీరాజనం " జాతీయ తెలుగు కవితోత్సవం నిర్వహించారు. ఈ కవిత ఉత్సవాల్లో పాల్గొనేందుకు రావలసిందిగా నిర్వాహకులు పోతన సాహిత్య కళావేదిక ప్రతినిధులకు ఆహ్వానం పంపగా, పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, కార్యదర్శి దేవసాని ఉపేందర్, సలహాదారుడు అంకాల సోమయ్య లు పాల్గొని తమ కవితా గానాలను ఆలపించారు. వీరికి ముఖ్య అతిథులచే సన్మానం సత్కారం చేశారు. ఈ సాహిత్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మసన చెన్నప్ప పూర్వాధ్యక్షులు తెలుగు శాఖ, ప్రముఖ కవి సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, జాతీయ సాహిత్య పరిషత్ ప్రాంత కార్యదర్శి ఎమ్మెస్ ఎన్ మూర్తి, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కల్లపల్లి రవీందర్ రావు , బండి రాజుల శంకర్, కుందూరు రాజేందర్ రెడ్డి, గద్దం రాజు, బుధరపు శ్రీనివాస్, సామల కిరణ్, మార్గం సతీష్, గుర్రపు సత్యనారాయణ, ఇమ్మడి రాంబాబు, చీదెళ్ళ సీతామహాలక్ష్మి, కస్తూరి సంధ్య, నాల్లం శ్రీనివాస్,కవులు కళాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డిని సన్మానిస్తున్న మాజీ జెడ్పిటిసి పద్మావెంకటేశ్వర్ రెడ్డి

## నూతన డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డిని సన్మానించిన నాయకులు



డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డిని సన్మానిస్తున్న కర్ణాటక రక్షణ వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(నమస్తే ఉదయం)కాంగ్రెస్ పార్టీ గద్వాల జిల్లా అధ్యక్షులుగా మలిచేటి రాజీవ్ రెడ్డి గురువారం గద్వాలలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డీసీసీ అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు మున్నూరు కాపు సంఘం నాయకులు శాలువాతో గురువారం గద్వాల ఘనంగా సన్మానించారు. . ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన రాజీవ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, ఎంపీపీ విజయ్ కుమార్, ధరూర్ మాజీ జెడ్పీటిసి పద్మావెంకటేశ్వర్ రెడ్డి, మాజీ పీఏసిఎస్ చైర్మన్ సీసల్ వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ పరమేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కేశన్నగారి రాఘవేంద్ర, కొత్తగణేష్, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి, కర్ణాటక రక్షణ వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్‌రెడ్డి, మున్నూరు కాపు సంఘం నాయకులు, తదితరులు శాలువాతో సన్మానించి అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జనగామ జిల్లా ప్రథమ స్థానం

### సాకరమవుతున్న పేదల కలలు

### క్షేత్ర స్థాయిలో స్పష్టమైన పురోగతి .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(నమస్తే ఉదయం): నిరుపేద లకు నిలువ నీడ కల్పించాలన్న సంకల్పం తో, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని, ఈ పథకం ద్వారా జిల్లా లో లబ్ధిదారులకు మంజూరు అయిన ఇళ్ల ను వేగవంతం గా నిర్మాణం అయ్యేలా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ వహించడం తో నేడు మంజూరు అయిన ప్రతీ ఇళు ్ళ నిర్మాణం లో వివిద దశల్లో సాగుతున్నాయి. మంజూరు అయిన ఇళ్లను త్వరగా గ్రౌండింగ్ చేస్తూ, రాష్ట్ర స్థాయి లో జిల్లా ను ప్రథమ స్థానం లో నిలబడేందుకు చేసిన కృషి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాటల్లోనే ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇళ్ల కల నెరవేర్చడం కోసం పక్క కార్యాచరణ తో ముందుకెళ్ళామన్నారు. నిరుపేద లకు మాత్రమే లబ్ది చేకూరెలా అర్హులైన వారిని ఎంపిక చేయడం నుండి మెదలు మంజూరు అయిన ప్రతీ ఇళ్ళు నిర్మాణ దశ లోకి వచ్చేందుకు, ప్రభుత్వ మార్గదర్శకాలను తూ. చ తప్పకుండ అమలు చేశామన్నారు. ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి పలుమార్లు రివ్యూ లు చేయడం తో పాటు లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యల వల్ల నేడు రాష్ట్ర స్థాయి లో గ్రౌండింగ్ లో జిల్లా ప్రథమ స్థానం లో నిలబడిందని, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేయడం తో పాటు, పథకం ప్రారంభించినప్పటి నుండి.. మండల స్పెషల్ అధికారులను, తహసీల్దార్ లను, సంబంధిత శాఖ అధికారులను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలన కు పంపడం వల్ల మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా అయ్యాయన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టడానికి, ఇందిరమ్మ కమిటీల సహకారం కూడా దోహద పడిందన్నారు. జిల్లా ల్లో రెండు విడతల్లో 5834 ఇళ్ళు మంజూరు కాగా ఇప్పటివరకు 5206 ఇళ్ళు నిర్మాణ దశ లో ఉండగా 33 ఇళ్ళు పూర్తి అయ్యాయి. 4499 మంది లబ్ధిదారులకు వివిధ దశల వారీగా డబ్బులు పడ్డాయి. ప్రభుత్వం చేపట్టే ప్రతీ సంక్షేమ పథకం ప్రతీ గడప కు చేరేలా పక్క కార్యాచరణ రూపొందిస్తూ వివిధ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయడంతో పాటు, క్షేత్ర స్థాయి లో కూడా పక్కాగా అమలు అయ్యేందుకు నిరంతర పర్యవేక్షణ మూల కారణమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.

## ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

### జనగామ ఏఎస్పి పండరి చేతన్ నితిన్, ఐపిఎస్

### పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ చేసిన ఏఎస్పి



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(నమస్తే ఉదయం): జనగామ పోలీస్ స్టేషన్‌లో జనగామ ఏఎస్పి పండరి చేతన్ నితిన్, ఐపిఎస్ వార్షిక తనిఖీ -2025 ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. వార్షిక తనిఖీలో భాగంగా ఏఎస్పి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క కిట్ మెయింటెనెన్స్, నీట్ టర్న్‌ఔట్, విధి నిర్వహణలో క్రమశిక్షణ, వృత్తిపరమైన నైపుణ్యాలను పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులు, కేసు డైరీలు, సీడీ ఫైళ్లు, వివిధ రిజిస్టర్లు, ఇతర అధికారిక దస్తావేజులను సవివరంగా తనిఖీ చేసారు. తనిఖీ సమయంలో ఏఎస్పి కేసుల నమోదు విధానం, పెండింగ్ కేసుల స్థితిగతులు, దర్యాప్తు పురోగతి, రికార్డుల అప్డేట్ విధానం, స్టేషన్ పరిశుభ్రత, అలాగే ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా, సమయపాలనతో దర్యాప్తు పూర్తిచేయాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు.అదేవిధంగా ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదుదారులకు సకాలంలో న్యాయం అందేలా చూడాలని, సైబర్ నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, ప్రజా శాంతి భద్రతలు, లా అండ్ ఆర్డర్ అంశాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.వార్షిక తనిఖీ ముగింపులో స్టేషన్ మొత్తం పనితీరుపై ఏఎస్పి సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పని చేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం లో సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ లు, ఎఎస్ఐ లు, హెడ్ కాన్స్టేబుల్స్, కాన్స్టేబుల్స్, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కవి జోగు అంజయ్య మాతృమూర్తి మృతి

### పరమర్శించిన కవులు కళాకారులు



జనగామ జిల్లా ప్రతినిధి,, డిసెంబరు 26(నమస్తే ఉదయం): జనగామ జిల్లా రచయితల సంఘం (జరసం) వ్యవస్థాపకుల్లో ఒకరైన కవి జోగు అంజయ్య మాతృమూర్తి, వడ్డిచర్ల గ్రామ మొదటి సర్పంచ్ జోగు రాజయ్య సతీమణి జోగు రాజమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో శుక్రవారం లింగాలఘనపురం మండలం వడ్డిచర్ల గ్రామంలో అంజయ్యను కవులు కళాకారులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాజమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక భాగస్వామ్య సాహితి సంస్థలు జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరా చారి, అభినందన కల్చరల్ సోసైటీ అయిలా సోమనర్సింహచారి, వర్కింగ్ కమిటీ మెంబర్ తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ మన్నా చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతి, సభ్యులు



బైబిల్ సందేశాలను అందచేస్తున్న రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్



దుర్గా నగర్ ఏలోహిం చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్, సిస్టర్ కస్తూరి ప్రసన్న

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బుద్వేల్, డిసెంబరు 26 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గురువారం క్రిస్మస్ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. క్రైస్తవుల ఆరాధ్య దైవమైన యేసు ప్రభువు జన్మదినాన్ని గుర్తు చేసుకుంటు చర్చీలలో ప్రత్యేక ఆరాధనలు చేశారు. అత్తాపూర్ తేజస్వీనినగర్ కాలనీలో గల త్రినీటి కాథడ్రెల్ చర్చిలో జరిగిన క్రిస్మస్ ఆరాధన లో ఆ చర్చి సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఏబీ జోసెఫ్ కిషోర్ బైబిల్ సం దేశాలను అందజేశారు. వందల సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు క్రిస్మస్ ఆరాధనలలో పాల్గొన్నారు. రాజేంద్రనగర్ మన్నా చర్చి లో పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధనలు జరిగాయి. మహిళలు పాటలు పాడి దేవుని మహిమ పరిచారు. కార్యక్రమంలో సిస్టర్ సీహెచ్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు

**వివిధ చర్చీలలో.... :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ చర్చీలలో ఆయా చర్చీల పాస్టర్ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు, ఆరాధన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉప్పర్పల్లి లో రెవరెండ్ కె సుందర్ పాల్, బుద్వేల్ లో రెవరెండ్ కె నతానియేల్, సిస్టర్ ఎస్ యేసుమణి, పాస్టర్ గుంటి డానియేల్, ప్రణీత్ కుమార్, రాజేంద్రనగర్ లో రెవరెండ్ జాన్ బైరోస్, పీడీపీ చౌరస్తాలోని హప్పీ హోమ్స్ కాలనీలో గల గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ కు చెందిన రెవరెండ్ డాక్టర్ జి.విజయ భూషణం, రెవరెండ్ డాక్టర్ ప్యాట్రిక్, రాజేంద్రనగర్ లో పాస్టర్ అరుణ్ కుమార్, పాస్టర్ అబ్రహాం, ఉప్పర్పల్లి హోరేబు చర్చిలో రెవరెండ్ పి.స్వర్ణకుమార్, ఎర్రబోడలో పాస్టర్ మధు, అత్తాపూర్ లో రెవరెండ్ జేపీ పాల్, రెవరెండ్ సామ్యూల్ రాజు, రెవరెండ్ యేసు రత్నం. శివరాంపల్లిలో పాస్టర్ ప్రమోద్, సిస్టర్ పద్మ ఇశ్రాయేల్, పాస్టర్ ప్రభాకర్, పాస్టర్ బట్టు శ్రీకాంత్. శాస్త్రీపురం లో రెవరెండ్ థామస్ కురియన్, కాటేదాన్ లో రెవరెండ్ జె.పాల్ దేవరాజ్. లక్ష్మీగూడలో రెవరెండ్ జాన్ వెస్లీ, బాబుల్ రెడ్డినగర్ లో రెవరెండ్ డి.అనంద్ పాల్ , మదుబన్ కాలనీలో రెవరెండ్ కె.విజయకుమార్, ఉదంగడ్డలో సిస్టర్ పద్మ, పాస్టర్ కొర్నేలీ అద్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

